క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నెల్లిపూడిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీమన్నారాయణ

గంగవరం: మండలంలోని నెల్లిపూడిలో రెండు, పాతరామవరం, భయ్యనపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ శ్రీమన్నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గల పోలింగ్ కేంద్రాల భవనాల పరిస్థితి పరిశీలించి కలెక్టర్‌కు, సబ్‌కలెక్టర్ దృష్టికి నివేదిక సమర్పిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మరుగు దొడ్లు, విద్యుత్, తాగు నీరు, ఫర్నిచర్, భవనా ల పరిస్థితి ఆయన పరిశీలించారు. ఆయన వెంట నెల్లిపూడి వీఆర్వో అప్పలకొండ, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ కార్యకర్త మృతి



లింగేశ్వరి (ఫైల్)

చింతపల్లిరూరల్: మండలంలో అంతర్ల గ్రామంలో మినీ అంగన్ వాడీ కేంద్రంలో కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న కవడం లింగేశ్వరి (38) శుక్రవారం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన లింగేశ్వరి గత రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు లింగేశ్వరి విశాఖలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతికి ఐసీడీఎస్ అధికారులు తదితరులు సంతాపం తెలిపారు.

పేదలకు దుస్తుల పంపిణీ

చింతపల్లి రూరల్: మండలంలోని అన్నవరం పంచాయతీ పరిధిలో నివాసముంటున్న నిరు పేద గిరిజనులు, వృద్ధులకు సుమారు 100 మందికి దుస్తులను, విద్యార్థులకు చెప్పులు, షూస్, పెన్నులు, కాంపస్ బాక్స్‌లను చేయూత వారియర్స్ ట్రస్టు ప్రతినిధులు శుక్రవారం పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు దూనబోయిన రమణ, సభ్యులు శేఖర్, మోదగిరి, బిలాస్కర్, ఉమర్, రాజేష్ పాల్గొన్నారు.

నేడు సచివాలయ భవన ప్రారంభం

జి.మాడుగుల: మండలంలో గుడుతూరు గ్రామ సచివాలయ భవనం, ఇతర నూతన భవనాలను ఈ నెల 4న (శనివారం) పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర తెలిపారు. ట్రికార్ చైర్మన్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు,వార్డు సభ్యులు, గృహసారధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

కొయ్యూరులో భారీ వర్షం



కొయ్యూరులో కురుస్తున్న వర్షం

కొయ్యూరు: కొయ్యూరులు శుక్రవారం సాయంకాలం భారీ వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాకు, సమాచార వ్యవస్థకు ఆటంకం కలిగింది. కాగా వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతాంగానికి ఉరట లభించింది.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



వాలీబాల్ కిట్లు అందిస్తున్న ఎస్‌ఐ రామకృష్ణ

చింతపల్లిరూరల్: యవత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నవరం ఎస్‌ఐ రామ కృష్ణ అన్నారు.మండలంలో బెన్నవరం పంచాయతీ పోతురాజు గుమ్మల యూత్‌కి శుక్ర వారం వాలీబాల్ కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రిడల్లో రాణించిన వారికి మెరుగైన అవకాశాలుంటాయన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర ధార్యుడ్యం ఉంటుందన్నారు. నాయకులు బొజ్జన్నదొర ,బొంజుబాబు,సచివాలయ కన్వీనర్ వినోద్ దన్ను తదితరులు పాల్గోన్నారు.

గిరి గ్రామాల రహదారులకు మోక్షం

- ఉపాధి నిధులతో పనులు ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు



ప్రారంభమైన మాలింగవలస రోడ్డు పనులు

అనంతగిరి: గతంలోని రహదారులు లేక గిరిజనులు ప్రయాణాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. మౌలిక వసతులు దూరమైయ్యారు.. మారుమూల గ్రామాలు అభివృద్ధిలో సైతం వెనుక్కబడ్డారు. గత టీడీపీ ప్రభుత్వం మారుమూల గ్రామాల అభివృద్ధిపై కనీసం స్పందించ లేదు. దీంతో మండల వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శివారు గ్రామాలకు రహదారుల పనులు ప్రారంభమయ్యాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. ఫలితంగా తారురోడ్ల నిర్మాణం పనులు ప్రారంభమైయ్యాయి. పనులను పంచాయతీరాజ్‌శాఖ పర్యవేక్షణలో సాగుతున్నాయి.

మంజూరైన రోడ్లు

గుమ్మపంచాయతీ సమరెడ్డిపాలెం నుంచి వంజనివలస వరకు 2 కిలోమీటర్లు రూ.80 లక్షలు, గుమ్మ నుంచి నిమ్మడిఊట వరకు 1.6 కిలోమీటర్లకు రూ.70.7 లక్షలు, అనంతగిరి పంచాయతీ పెద్దూరు నుంచి మాలింగవలస కిలోమీటరు రూ.39 లక్షలు, గరుగుబిల్లి పంచాయతీ గరుగుబిల్లి నుంచి పైడిపర్తి వరకు 1.5 కిలోమీటరు రూ.61.5లక్షలు, గుమ్మకోట పంచాయతీ చిప్పపల్లి నుంచి దబ్బలపాడు 1 కిలోమీటరు రూ.38 లక్షలు, లంగుపర్తి పంచాయతీ నిమ్మలపాడు రోడ్డు నుంచి రాయిపాడు వరకు 1.2 కిలోమీటరు రూ.52 లక్షలు, టోకూరు పంచాయతీ జాకరవలస నుంచి బోరిబోరివలస 1 కిలోమీటరు రూ.39 లక్షలతో తారురోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరైనట్టు పనులు ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాలకు తారురోడ్లకు నిధులు మంజూరు కావడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్వరితగతిన పనులు

> తారురోడ్లు మంజూరైన ఆయా గ్రామాల్లో నాణ్యత, ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపడతాం. త్వరితగతిన పనులు రోడ్లను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం.
> – సాయి విజయ్, పీఆర్ ఏఈ అనంతగిరి

సమస్యలపై వినతి



ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు,సర్పంచ్‌లు

సాక్షి,పాడేరు: మండలంలోని బడిమెల పంచాయతీ వల్లాయి గ్రామానికి తారురోడ్డు మంజూరు చేయాలని కోరుతూ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి వైఎస్సార్‌సీపీ నేతలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి సర్పంచ్‌లు సోమెలి లక్ష్మణరావు, వంతాల రాంబాబు,వనుగు బసవన్నదొర, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పి.సత్యనారాయణ, సచివాలయాల కన్వీనర్లు పి.రామారావు, ఎం.సత్యనారాయణ,సింహచలంలు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని కలిశారు.బడిమెల పంచాయతీ కేంద్రం నుంచి వల్లాయి గ్రామానికి రూ.కోటి నిధులు మంజూరు చేయడంతో మట్టి రోడ్డు నిర్మాణం పూర్తయినట్టు వారు ఎమ్మెల్యేకు తెలిపారు. అధ్వానంగా ఉన్న వల్లాయి ఘాట్‌లో మట్టిరోడ్డుకు నిధులు మంజూరు చేసి రహదారి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.తారురోడ్డుకు కూడా నిధులు మంజూరు చేయించి పూర్తిస్థాయిలో రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు పూర్తయితే బడిమెలతో పాటు కించూరు పంచాయతీ గ్రామాలకు రవాణా పరంగా మేలు జరుగుతుందని విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మట్లాడుతూ తారురోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



శ్రీనివాస్‌రావుకు వినతులందిస్తున్న గిరిజన నిరుద్యోగులు

జి.మాడుగుల: సీపీఎం పార్టీ ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర జి.మాడుగుల మండలంలో శనివారం ప్రవేశించింది. ఈ యాత్రకు సీపీఎం పార్టీ మండల కమిటీ స్వాగతం పలికింది. స్థానిక మూడు రోడ్ల జంక్షన్ వద్ద సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుకు గిరిజనులు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. గెమ్మెలి పంచాయతీలో చిన కొత్తూరు గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని స్థానికులు వినతిలో పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిలో సురేంద్ర, మండల కార్యదర్శి ధర్మన్నపడాల్, మండల నాయకులు వనుగు సన్యాసిదొర, పిన్నంనాయుడు,సత్తిబాబు తదితరలు పాల్గొన్నారు.

పెదబయలు: సీపీఎం ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర శుక్రవారం ఉదయం మండల కేంద్రం చేరుకుంది. రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని, అడ్డుకోవాలన్నారు. సూర్యనారాయణ, సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవీపురంలో ప్రత్యేక పూజలు



అమ్మవారికి సామూహిక పూజలు చేస్తున్న భక్తులు



పెదనాయుడుపాలెం గ్రామంలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

సబ్బవరం: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం దేవీపురంలోని కామాఖ్య పీఠంలో దశ మహావిద్యలు,కామాఖ్య దేవికి సామూహిక కళావాహన పూజలు శుక్రవారం నిర్వహించారు. విశాఖపట్నంలోని అక్కయ్యపాలేనికి చెందిన స్వపంతీ మాతృ మండలికి చెందిన సుమారు 50 మంది సుహాసినీలు ఈ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 9 ఏళ్లుగా ఇదే సీజన్‌లో దేవీపురం వచ్చి మణిద్వీప వర్ణన పారాయణ 9 సార్లు చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.మండలి అధ్యక్షురాలు సూర్య కుమారి ఆధ్వర్యంలో పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

మండలంలోని పెదనాయుడుపాలెం గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం మండపం వద్ద నిర్వహించిన భారీ అన్నసమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సబ్బవరపు బుజ్జి, నాగేంద్ర, గొర్లి శ్రీను, శరత్,బోకం రామకృష్ణ. లాలం సతీష్ గొర్లి భాను, శ్రీకాంత్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా గౌరీపౌర్ణమి ఉత్సవం

రోలుగుంట: మండలంలో పలు గ్రామాల్లో గురువారం రాత్రి గౌరీ పౌర్ణమి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రోలుగుంటలో గ్రామ ఇలవేల్పు గౌరీ పరమేశ్వరులను పూజించారు. ఇక్కడ ఉత్సవ నిర్వాహకుడు పొతల లక్ష్మీశ్రీనివాస్ సంప్రదా య బద్ధంగా దేవాంగుల వీధిలో వీరభద్రస్వామి ని కుల పెద్దలతో కలసి దర్శించుకున్నారు. జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ, మునసబ్ కుటుంబీకులు, భక్తులతో కలసి గౌరీపరమేశ్వరులను దర్శించుకుని వస్త్రాలు సమర్పించారు. వివిధ రాష్ట్రాలు, జిల్లాల్లో స్థిరపడిన వారంతా వచ్చి గ్రామ దేవతను దర్శించుకున్నారు. అనంతరం ఇక్కడ ఆలయం నుంచి ఉత్సవమూర్తులను భక్తులు రథంపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. ఆ సమయంలో వివిధ సంప్రదాయ నృత్యాలతోపాటు నేల డ్యాన్సులు, కేరళ వాయిద్యాలు ప్రదర్శించారు. నూకాలమ్మ, కనకదుర్గమ్మ, మరిడమ్మ తదితర నృత్య ప్రదర్శనలు, మిరిమిట్లు గొలిపే బాణసంచా కాల్పులు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఎటువంటి గొడవలు జరగకుండా కొత్తకోట సీఐ ఇలియాస్ మహమ్మద్ పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలు కొమరవోలులో మాజీ సర్పంచ్ గొర్లె చెల్లంయుడు ఆధ్వర్యంలోను, కొవూరులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు యర్రంశెట్టి రాజారావు ఆధ్వర్యంలో స్థానికులు నిర్వహించుకున్నారు.

నాడు-నేడు నిధులతో సీహెచ్‌సీ పనులు



మెడికల్ సూపరింటెండెంట్ కృష్ణారావు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలోని సీహెచ్‌సీని జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ కృష్ణారావు ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశా రు. వార్డులను తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ నాడు నేడు నిధులతో ముంచంగిపుట్టు సీహెచ్‌సీ మరమ్మత్తుల పనులు చేపట్టనున్నట్టు చెప్పారు. సీహెచ్‌సీలో మరమ్మత్తుల పనులు నిమిత్తం నాడు నేడు ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, త్వరలోనే పను లు చేపడతామన్నారు. ఆస్పత్రికి అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్టు తెలిపారు. వైద్యాధికారులు మౌనిక, ధరణి, రమేష్, ఆసీస్‌లు పాల్గొన్నారు.

తోటపల్లి వాసికి డాక్టరేట్



కాళేశ్వరరావు

ఎటపాక: మండల పరిధిలోని తోటపల్లి గ్రామ వాసి ఎం.వి.కాళేశ్వర రావుకు కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి అర్థ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ మేరకు కంట్రోలర్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని పీజీ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ సొల్లేటి కనకాచారి మార్గదర్శకంలో ఎ స్టడీ ఆన్ ది అగ్రికల్చరల్ ఇన్డేఫ్టిడ్నెస్ ఆఫ్ ట్రిబల్ ఫార్మర్స్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఐటీడీఏ భద్రాచలం అన్న పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ లభించింది. కాళేశ్వరరావు గౌరిదేవిపేటలో పదవ తరగతి, భద్రాచలంలో ఇంటర్, డిగ్రీ చదివారు. ఆయనకు డాక్టరేట్ రావడంతో పలువురు అభినందనలు తెలిపారు.

8 అడుగుల సర్పం హతం



గిరిజనుల చేతిలో హతమైన నాగ జెర్రి

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో శుక్రవారం 8 అడుగుల నాగజెర్రిను స్థానికులు హతమార్చారు. మండల కేంద్రంలోని నివాసముంటున్న పాస్టర్ బర్మ బాస్ ఇంటి లోపల నాగ జెర్రీ పాము కప్పను మింగి ఎటు వెళ్లలేక బుసలు కొట్టుతూ హల్ చల్ చేసింది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టూ పక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కొంతమంది స్థానికులు పామును హతమార్చారు. చెరువు ప్రాంత నివాస గృహం కావడంతో పెద్ద పాము వచ్చినట్ల స్థానికులు తెలిపారు.

పందెంరాయుళ్ల అరెస్టు

దేవీపట్నం: దేవీపట్నం మండలం గంగంపాలెం గ్రామం సమీపంలో కోడి పందెలు ఆడుతున్న వ్యక్తులపై శుక్రవారం సాయంత్రం దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై కె.వి.నాగార్జున తెలిపారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.పందెం జరుగుతున్న ప్రాంతంలో రూ. 5400 నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

ఆయుర్వేదంపై అవగాహన

కోటకోట: ఆయుర్వేదం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కన్నూరుపాలెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి కె.లావణ్య అన్నారు. ఆయుర్వేద వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కన్నూరుపాలెం హైస్కూల్లో ఆయుర్వేదంపై శుక్రవారం అవగాహన కార్యకమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేదం భారత దేశంలో ఆవిర్భవించిన ఆయుర్వేద వైద్యాన్ని విదేశాల్లో కూడా అనుసరిస్తున్నారన్నారు. ఆయుర్వేదంలో దాదాపు అన్ని రకాల వ్యాధులకు వైద్యం ఉందన్నారు. కరోనా నివారణకు ఆయుర్వేద మందులను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. దీర్ఘ కాలిక వ్యాధులతోపాటు, సీజనల్ వ్యాధులు కూడా ఆయుర్వేద మందులతో త్వరగా నయం అవుతాయన్నారు. అవగాహన ర్యాలీ జరిపి, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మహారాణిపేట (విశాఖ) : వైద్య ఆరోగ్య శాఖలో పలు విభాగాలకు చెందిన వైద్యుల పోస్టులు భర్తీ చేస్తున్నారు. పలు మెడికల్ ఆఫీసర్ పోస్టులు కాంట్రాక్ట్, మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం భర్తీ చేస్తున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. ఇతర వివరాలకు http@//visakhapatnam.nic.in నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత నకలు కాపీని ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలు వెబ్‌సైట్‌లో చూడాలని డీఎంహెచ్‌వో తెలిపారు.

జగనన్న సుపరిపాలనపై విస్తృతంగా ప్రచారం



కూనవరం సమావేశంలో మట్లాడుతున్న మరియాదాస్



కొండిబలోని సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దేవీపట్నంలోని సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కుంజం మురళీ

కూనవరం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీపీ పాయం రంగమ్మ, జెసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాసు అన్నారు. టేకులబోరులో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవచేయడానికి, రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి సీఎం జగనన్న పాలన గురించి వివరించాలని సూచించారు. మేరుకులం రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, గుజ్జాబాబు, ఇంటి పూర్ణానందం, సర్పంచ్ సున్నం అభిరామ్, సోందె పాపారావు, భరతమూర్తి, జోడె లక్ష్మి, ఎలిపే రమేష్, పసుపులేటి వీరబాబు, బత్తుల వెంకటేష్, మున్నాఫ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: అరకు నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ గెలిపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ చిన్నారావు అన్నారు. మండలంలోని కొండిబ పంచాయతీ శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజనులతో శుక్ర వారం సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌లు అప్పారావు, గణేష్, నాయకులు రుక్మిణి, సుబ్బారావు, ప్రకాశరావు, ప్రసాద్, భాస్కరరావు, సుందరరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేటలో మండల కన్వీనర్ గారపాటి మురళీకృష్ణ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 9 నుండి ప్రారంభం కానున్న ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలి కార్యక్రమం పై పార్టీ కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులతో చర్చించారు. ఈ కార్యక్రమాన్ని 9 న దేవీపట్నం సచివాలయం పరిధిలో ప్రారంభిస్తామన్నారు. ఎంపీపీ కుంజం మురళీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏజెన్సీ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలన్నారు. మండల సచివాలయ కన్వీనర్ కందుల బాబ్జి, కట్టా సత్యనారాయణ, కోసు లక్ష్మణ్, కారం కృష్ణ, గోపి, అబ్బాయి రెడ్డి, పోలిశెట్టి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



రాములకొండలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వై.రామవరం: మండలంలోని రాములకొండ గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనులకు శుక్రవారం ఎంపీపీ కడబాల ఆనందరావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భూమి పూజ చేసి టెంకాయలు కొట్టారు. జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు జర్త కృష్ణమూర్తి, పల్లాల బాలురెడ్డి, పి.రాజేశ్వరి, ముత్యాల నూకరాజు, నాయకులు గుడ్ల త్రిమూర్తులు, మండల సచివాలయాల కన్వీనర్ కరణం కనకరాజు, మండల నాయకులు నారాయణరావు, పి.తమ్మిరెడ్డి, ఎం.భారతిబాబు, కె.బాబూరావు, కె.విజయకుమార్ తదితరులు, పంచాతీ కార్యదర్శి మధుసూధనరాజు, ఇంజినీరింగు అసిస్టెంటు శ్రీనివాసుదొర, సచివాలయ డిఏ పి.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనసలపాలెంలో కంటి వైద్య శిబిరం రేపు



ప్రచారం చేస్తున్న సిబ్బంది

వై.రామవరం: మండలంలోని పనసలపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 5న ఆదివారం కాకినాడ అంజు కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఆస్పత్రి మేనేజర్ శ్రీస్వామి వందనం తెలిపారు. శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తారన్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి తమ ఆసుపత్రి అంబులెన్స్‌లో ఉచిత రవాణా, భోజన వసతి కల్పిస్తామన్నారు. శిబిరానికి హాజరయ్యే రోగులు ఆరోగ్యశ్రీ ఆధార్ ఒరిజనల్ కార్డులు, పాత రిపోర్టులు, ఫోన్ నంబర్లతో హాజరు కావాలని తెలిపారు. ఒక జత దుస్తులు వెంట తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 6302568635, 9392140005, 8639757707 మొబైల్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు. వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం మండలంలో ఆస్పత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంపై విస్తతంగా ప్రచారం చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జడ్జి శివకుమార్

డుంబ్రిగుడ: విద్యార్థులు చట్టాలపై అవగాహన చేసుకోవాలని అరకు ప్రథమశ్రేణి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఇన్‌చార్జి జడ్జి శివకుమార్ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ డే ఈ నెల 9న నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం చేపట్టామన్నారు. చట్టాలపై న్యాయ సలహాలు పొందేందుకు పేదల తరఫున న్యాయవాదులను ఏర్పాటు చేసి పేదవారికి న్యాయం చేస్తామన్నారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరు సహకరించాలన్నారు. ఏపీపీ రమేష్, న్యాయ వాదులు మురళీపట్నాయక్, రత్నందాస్, ప్రేమ్‌కుమార్, రాంబాబు, హెచ్‌ఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



రాంబాబు (ఫైల్)

రాజవొమ్మంగి: మండలంలోని చెరకుంపాలెం వద్ద ఉపాధి పనుల పర్యవేక్షణలో వుండగా అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కోటం రాంబాబు (49) ఉన్నట్లుండి కుప్పకూలి పడిపోయారు. ఆయనను తోటి సిబ్బంది మొదట జడ్డంగి పీహెచ్‌సీకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు రాంబాబును ఏలేశ్వరం సీహెచ్‌సీకు రిఫర్ చేశారు. కాగా రాంబాబును అంబులెన్స్‌లో ఏలేశ్వరం తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్టు ఉపాధి ఏపీఓ సురేష్‌కుమార్ విలేకరులకు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

పాఠశాలల్లో సామర్థ్య పరీక్షలు



పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఈవో తాతబ్బాయిదొర

రాజవొమ్మంగి: నేషనల్ ఎఛీవ్‌మెంట్ సర్వేలో భాగంగా గురువారం మండలంలోని 23 పాఠశాలల్లో సామర్థ్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని ఎంఈవో తాతబ్బాయిదొర తెలిపారు. 3, 6, 9 తరగతులకు చెందిన 685 మంది విద్యార్థులు మాథ్స్, ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టులలో 50 మార్క్‌లకు పరీక్షలు రాయించినట్టు చెప్పారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్షలను ఆయన పరిశీలించారు.

నేడు అమ్మవారి మహోత్సవం

అనకాపల్లిటౌన్: వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల నిలుపు మహోత్సవాన్ని శనివారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బాబు, నూకరాజులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్సవ విగ్రహాన్ని పుర వీధులగుండా ఊరేగించి ఆలయానికి చేరుస్తామన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హిస్తామన్నారు.